పాట్లాపూర్‌లో డిజిటల్ కార్డు సర్వే పూర్తి

ములుగురూరల్, అక్టోబర్ 5 : ములుగు మండలంలోని పాట్లాపూర్ గ్రామంలో అధికారులు చేపట్టిన డిజిటల్ సర్వే శనివారం పూర్తయింది. చివరి రోజు ఎంపీడీవో రామకృష్ణ బృందం సభ్యులతో కలిసి గ్రామంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజులపాటు 175కుటుంబాలను సర్వే చేశామని తెలిపారు. ఇందులో 125కుటుంబాలు ఉండగా ఆధార్, డెట్ ఆఫ్ బర్త్ వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో మొత్తం 466మంది జనాభా ఉందని, పూర్తి వివరాలతో 430మంది డాటాను ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మ్యాన్యువల్‌గా వివరాలను నమోదు చేశామని, వచ్చే నెల నుంచి జీపీ కార్యదర్శులకు ప్రత్యేక యాప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో నమోదు చేసిన అనంతరం గ్రామంలోని ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.

సర్వే చేపడుతున్న ఎంపీడీవో బృందం సభ్యులు

ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని నిర్ధారించాలి

- ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర
- కలెక్టర్‌రేట్‌లో అధికారులతో సమీక్ష

ములుగురూరల్, అక్టోబర్ 5 : ఏటూరునాగారం వన్యప్రాణి విభాగంలో ఎకో సెన్సిటివ్ పరిధిని సంబంధితశాఖ అధికారులు ఈ నెల 10వ తేదీలోగా నిర్ధారించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్‌తో కలిసి అటవీశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ పర్యాటకులను ఆకర్షించేందుకు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని అడవులు, జలపాతాలు, కొండ కోనలు వంటివి ముఖ్య ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించే దిశగా ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని నిర్ధారిస్తే ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, ఆర్ అండ్‌బీ ఈఈ వెంకటేశ్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, డీఏవో సురేశ్‌కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

బోటు షికారులతో పర్యాటకులు ఫిదా

గోవిందరావుపేట, అక్టోబర్ 5 : పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు వద్ద పర్యాటకులు స్పీడ్ బోటులలో షికారు చేస్తూ ఫిదా అయ్యారు. ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించడంతో పర్యాటకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి లక్నవరం అందాలను వీక్షించారు. వేలాడే వంతెన లపై నడుస్తూ బోటులలో షికారు చేస్తూ మంత్రముగ్దులయ్యారు.

స్పీడ్ బోటులో షికారు చేస్తున్న పర్యాటకులు

రామప్పలో పర్యాటకు సందడి..

వెంకటాపూర్, అక్టోబర్ 5 : శనివారం రామప్పను పలువురు అధికారులు, విదేశీయులు సందర్శించారు. దసరా సెలవులు కావడంతో భక్తులు, పర్యాటకులతో ఆలయం కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేసి ఉల్లాసంగా గడిపారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

ములుగురూరల్, అక్టోబర్ 5 : డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయినట్లు డీఈవో పాణిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ఈ నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. 439మంది అభ్యర్థులు వెరిఫికేషన్‌లో పాల్గొన్నారని తెలిపారు. వెరిఫికేషన్ పూర్తి చేసిన అభ్యర్థుల వివరాలను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయనున్నట్లు డీఈవో తెలిపారు.

భూపాలపల్లిలో 33 మంది గైర్హాజరు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5 : జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో రాజేందర్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేటగిరీల్లో 581 మంది అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలువగా వివిధ కారణాలతో 33 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రజనీకాంత్

చిట్యాల, అక్టోబర్ 5 : సీపీఎం మండల కార్యదర్శిగా చింతల రజనీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో పార్టీ మూడో మండల మహాసభలు జరుగగా జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో మండల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా భూక్యా నవీన్, మండల కమిటీ సభ్యులుగా కల్పన, రాజమణి, శిరీష, పైడి, వినోద్ ఏకగ్రీవమయ్యారు. సమావేశంలో రామచంద్రు, కుమారస్వామి, సమ్మన్న, రమేశ్, రవి పాల్గొన్నారు.

సేఫ్టీ మోకులపై శిక్షణ

ఏటూరునాగారం, అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో ఏటూరునాగారం, రొయ్యూరు, గూర్రేపుల, కటాపూర్ గ్రామాలకు చెందిన గీతకార్మికులకు బీసీ సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సేఫ్టీ మోకులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా ప్రతి ఒక్కరికీ కాటమయ్య కిట్లను అందించనున్నట్లు తెలిపారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ట్రైనర్స్ తాళ్లపల్లి నర్సయ్య, రంగు సత్యనారాయణ, గీత కార్మికులు మోడెం రమేశ్, రాజమొగిలి, రఘు, చందు, అశోక్, నవీన్, రంజిత్, మధు, కృష్ణ, శ్రీధర్, నరేశ్, నర్సయ్య, 40మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంపై మంటలు

వాజేడు, అక్టోబర్ 5 : మొరుమూరు జీపీ పరిధిలోని బిజినేపల్లి గ్రామానికి వెళ్లే 11కేవీ లైన్‌లో శనివారం సాయంత్రం డిస్క్ సమస్య తలెత్తి విద్యుత్ స్తంభంపై మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వాజేడు జగన్నాథపురం ఫీడర్ జూనియర్ లైన్‌మ్యాన్ యగ్గడి వంశీ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

మధ్యవర్తులను ఆశ్రయించవద్దు

ములుగురూరల్, అక్టోబర్ 5 : పోలీస్ స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే ఫిర్యాదుదారులు మధ్య వర్తులను ఆశ్రయించకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని ఎస్సై వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆయన సర్వాపురం గ్రామంలో పోలీస్ గ్రామ సభను నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అన్ని శాఖల అధికారులతో కలిసి పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లను నిర్మించాలి

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 5 : ఆదివాసీ గ్రామాల్లో ఇంటర్నల్ సీసీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పీ సతీశ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాయకులు శంకర్‌రాజు, మహేశ్, సతీశ్, మంజుల, శిరీష ఉన్నారు.

చెరువులో పడి ఒకరు మృతి

రేగొండ, అక్టోబర్ 5 : గోరికొత్తపల్లి మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన వేముల సాయిలు(55) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయిలు తమ్ముడు వేముల మొగిలి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా అంత్యక్రియల అనంతరం స్నానం కోసం సాయిలో చెరువులోకి దిగి మునిగిపోయాడు. ఈ విషయాన్ని ఎవరూ గమనించలేదు. శుక్రవారం రాత్రి వరకూ సాయిలు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం చెరువు వద్దకు వెళ్లి వెతకగా సాయిలు శవమై కనిపించినట్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఉచ్చులో చిక్కుకున్న అడవి పంది

గోవిందరావుపేట, అక్టోబర్ 5 : మండలంలోని మచ్చాపూర్ సమీపంలోని రైస్ మిల్లు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేసిన ఉచ్చులో శనివారం అడవి పంది చిక్కుకుంది. జాతీయ రహదారిపై పక్కనే రైస్ మిల్లులోని సిబ్బంది గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో అటవీ సిబ్బందితోపాటు ప్రజలు పెద్దగా తరలిరావడంతో ఆందోళనకు గురైన అడవి పంది ఉచ్చులోంచి తప్పించుకొని అడవిలోకి పరుగుతీసింది.

ఐటీఐ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5 : భూపాలపల్లి ఐటీఐ కళాశాలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులకు ఆరో దఫా అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ జుమానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు https:/iti.telangana.gov.in ద్వారా అక్టోబర్ 9 ఉదయం 11 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు భూపాలపల్లి ఐటీఐ కళాశాలలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

రజక సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

టేకుమట్ల, అక్టోబర్ 5 : రజక సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీసీ సంఘాల ఐక్యవేదిక ఎన్నికల కమిటీ అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్ తెలిపారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మాచర్ల ఓదెలు, అధ్యక్షుడిగా చెలకాని శంకర్, ఉపాధ్యక్షులగా జంగపెల్లి సమ్మయ్య, రెడ్డిరాజుల రాజు, ప్రధాన కార్యదర్శిగా వైనాల రవీందర్, కోశాధికారిగా బోనగిరి తిరుపతి, సహాయ కార్యదర్శిగా నిమ్మల స్వామి, సలహాదారులుగా జంగపల్లి సారయ్య తిరుపతి, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మహిళా శక్తి టార్గెట్లను పూర్తి చేయాలి

భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

సమీక్షలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

కృష్ణకాలనీ, అక్టోబర్ 5 : మహిళా శక్తి టార్గెట్లను సకాలంలో పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం కమిషనర్ టీ రాజేశ్వర్ అధ్యక్షతన మెప్మా సిబ్బంది, ఆర్పీలకు మెప్మా ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మెప్మా కార్యక్రమాల్లో మహిళా శక్తికి సంబంధించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే కొత్త సంఘాలను ఏర్పాటు చేసి, బ్యాంకు లింకేజీలు డిసెంబర్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలు వీధి వ్యాపారుల సంబంధించిన లోన్ల రికవరీని వీలైనంత త్వరగా కట్టించేలా కృషి చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తూ రోడ్లపై నీరు నిలువకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మెప్మా డీఎంసీ రాజేశ్వరి, ఏడీఎంసీ శ్యాంబాబు, సీవో నిర్మల, ఆర్పీలు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కనకదుర్గ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5 : కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మైన్స్ రెస్క్యూ ప్రాంగణంలో అమ్మవారి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ నవరాత్రుల సమయంలో కనకదుర్గ ఆలయ నిర్మాణం చేపట్టడం చాలా మంచి విషయమని, కనకదుర్గమ్మ ఆశీస్సులు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్, మైన్స్ రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, మైన్ రెస్క్యూ ఇన్‌చార్జి ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం, అక్టోబర్ 5 : ప్రభుత్వ ఆర్ఐటీఐలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలో ఉన్న 6 టెక్నికల్ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 9వ తేదీలోగా స్వయంగా హాజరై ప్రాధాన్యత ప్రకారం సీట్లు పొందాలని ఆయన సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

SHUTTERS FOR SALE

★ హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర।। సెల్: 8686778662.
NTW-326423

HOUSE FOR SALE

★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Samrt Point కి సమీపంలో North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8985947319.
NTW-000

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

DASARA OFFER

★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనపైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జాతీయ రహదారిపై యథేచ్ఛగా లారీల నిలిపివేత

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

జాతీయ రహదారికి ఇరువైపులా నిలిపిఉన్న ఇసుక లారీలు

వాజేడు, అక్టోబర్ 5 : మండపాక గ్రామ శివారు నుంచి గోదావరి బ్రిడ్జి వరకు ఉన్న 163జాతీయ రహదారికి ఇరువైపులా శనివారం రాత్రి ఇసుక లారీలను నిలిపిఉంచారు. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఇక్కడ ఇసుక లారీలు నిలిపివేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ రహదారిపై ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు మృత్యువాతపడిన ఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఇసుక లారీల నిలిపివేతపై దృష్టిసారించి ట్రాఫిక్ సమస్యతోపాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

హ్యాండ్‌బాల్‌లో క్రీడాకారుడి ప్రతిభ

ఏటూరునాగారం, అక్టోబర్ 5 : మహబూబాబాద్ నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 హ్యాండ్ బాల్‌పోటీల్లో ఉమ్మడి వరంగల్ టీమ్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచి బహుమతి గెలుచుకుంది. క్రీడాకారుడు పైడాకుల రాజేశ్ ప్రతిభ కనబర్చినట్లు కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. టీమ్‌లో మండలానికి చెందిన రాకేశ్ ఉండి విజయంలో భాగస్వాముడు కావడం ఆనందంగా ఉందని తెలిపారు.

పతకంతో రాజేశ్

పీఏసీఎస్ స్థలానికి హద్దుల ఏర్పాటు

మంగపేట, అక్టోబర్ 5 : మల్లూరు గ్రామంలోని ప్రధాన రహదారికి పక్కనే ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన స్థలానికి శనివారం రెవెన్యూ అధికారులు సరిహద్దులు ఏర్పాటు చేశారు. ఇటీవల కొందరు ఆ స్థలాన్ని ఆక్రమిస్తున్న విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి సర్వే నంబర్ 9లోని 17గుంటల భూమికి రెవెన్యూ రికార్డుల ప్రకారం హద్దులను ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన హద్దుల వద్ద సిమెంట్ స్తంభాలను పాతి ఫెన్సింగ్‌ను అమర్చారు. ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ సభ్య, చైర్మన్ తోట రమేశ్, సీఈవో జగన్నాథరావు, మాజీ చైర్మన్ శివప్రసాద్, మాజీ జడ్పీటీసీ సోమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, జిల్లా నాయకుడు తాటి కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కే రామ్మూర్తి పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవిగా అమ్మవారు

గోవిందరావుపేట/ గణపురం/ ములుగు రూరల్, అక్టోబర్ 5 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. గోవిందరావుపేట మండలకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయం లో వేదపండితులు ఆకాశ్‌శర్మ ఎస్సై కమలాకర్‌తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ గాంధీ, రాధాకృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూరులో అమ్మవారికి భక్తులు ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు, ప్రజలు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రైస్ మిల్లర్లు అన్నదానం చేశారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ గౌవర అధ్యక్షుడు బాదం ప్రవీణ్, అధ్యక్షుడు కే సతీశ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

గణపురం: అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న దుర్గామాత

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

వాజేడు, అక్టోబర్ 5 : మొరుమూరు జీపీ పరిధిలోని బొల్లారం గిరిజన గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని శనివారం ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కుర్సం ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యదర్శి గడ్డం కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు. బోల్లారంలో తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. నాయకులు జెజ్జురి దామోదర్, బాడిశ ఆనంద్, కృష్ణబాబు, శ్యామల వీరయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు : ఆర్డీవో

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5 : అక్రమంగా రేషన్ బియ్యం విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో మంగీలాల్ అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని 1,2,24,26 రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రోజు వారీగా బియ్యం నిల్వలకు సంబంధించిన రికార్డును మెయింటెన్ చేయాలని సూచించారు. పట్టణంలోనే కాకుండా గ్రామాల్లోని రేషన్ దుకాణాలను కూడా తనిఖీ చేస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మహదేవపూర్, అక్టోబర్ 5 : మండలంలోని పెద్దంపేట సబ్ స్టేషన్ పరిధిలోని అంబట్‌పల్లి, పెద్దంపేట గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

తాడిచెర్ల భూ నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్హర్, అక్టోబర్ 5 : మండలంలోని ఏఎంఆర్ కంపెనీలో తాడిచెర్ల భూ నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని భూ నిర్వాసితుల కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నప్పుడు అప్పటి కలెక్టర్ జెన్‌కో అధికారులతో మాట్లాడి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని సూచించగా, అందుకు ఏఎంఆర్ కంపెనీ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారనీ, తర్వాత భూపాలపల్లి జిల్లాలో విలీనం తర్వాత ఆ హామీ అమలు చేయలేదన్నారు. 2021లో తాడిచెర్ల జీపీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో మైనింగ్, జెన్‌కో అధికారులు గ్రామస్తుల సమక్షంలో నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నిర్వాసితులకు ఉద్యోగాలతోపాటు మిగులు భూములు తీసుకోవాలని కోరారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కమిటీ సభ్యులు రావుల కల్పన, అక్కపాక సమ్మయ్య, సత్యనారాయణ, గట్టయ్య, బొబ్బిలి రమేశ్, కోట రాజయ్య, రావుల మొగిలి, సాంబయ్య, మల్లేశ్, బాపు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : సీఐ శ్రీనివాస్

ఏటూరునాగారం, అక్టోబర్ 5 : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని సీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో మంగపేట మండలానికి చెందిన హాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ చాటాలన్నారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, ఏటూరునాగారం, మంగపేట ఎస్సైలు తాజొద్దీన్, టీవీఆర్ సూరీ తోపాటు అయ్యుబ్, చిట్టమల రఘు, వలియాబీ, సలీం, ఫయాజ్, మినహాజ్, ప్రశాంత్, రవితే జ, రియాజ్, అన్సర్, షారు, ఇర్ఫాన్, తరుణ్, షహీద్, సుమన్, ముస్తఫా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల నాణ్యతపై పట్టింపేది ?

వినియోగదారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షురాలు సావిత్రి

రేషన్ షాపులో పరిశీలిస్తున్న సావిత్రి

చిట్యాల, అక్టోబర్ 5 : రేషన్ షాపుల నాణ్యతపై ప్రభుత్వ పట్టింపు ఏదని వినియోగదారుల సంక్షేమ